ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 29.09.2026 సమయం:18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ హైదరాబాద్‌లోని లోక్ భ వన్‌లో గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాను కలిసి తన స్వీయ చరిత్ర పుస్తకాన్ని అందజేశారు.

2. అసెంబ్లీ వద్ద జరిగిన ఘటనలో మహిళా ఎమ్మెల్యేలతో అసభ్యంగా ప్రవర్తించిన పోలీస్ అధికారులను గుర్తించి , వారిపై సమగ్ర నివేదికను స్పీకర్‌కు సమర్పించాలని తెలంగాణ హైకోర్టు డీజీపీని ఆదేశించింది.

3. ఎన్నికల్లో ఓటమికి ఈవీఎంలు, ఎన్నికల సంఘాన్ని నిందిస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరిని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తప్పుపట్టారు.

**4.** సచివాలయ ఉద్యోగులు ఒత్తిడిని తగ్గించుకుని , సృజనాత్మకతను పెంచుకోవడానికి క్రీడలు , కళలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలని పర్యాటక , సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు.

**GOVERNOR KOVIND**

హైదరాబాద్‌లోని లోక్‌భవన్‌లో గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్‌తో ఈరోజు సమావేశమయ్యారు. గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా, రామ్ నాథ్ కోవింద్ కు శాలువా, జ్ఞాపికతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా, రామనాథ్ కోవింద్ తన స్వీయ చరిత్ర "మై లైఫ్, మై స్ట్రగుల్స్" పుస్తకాన్ని శివ్ ప్రతాప్ శుక్లాకు బహుకరించారు. ఈ పుస్తకంలో ఆయన జీవిత ప్రయాణం, ప్రజాసేవలో తన అనుభవాలను వివరించారు.

**DESK**

**HIGH COURT**

అసెంబ్లీలో పోలీసులు, మహిళా ఎమ్మెల్యేలతో అభ్యంతరకరంగా ప్రవర్తించిన సంఘటనకు సంబంధించి తెలంగాణ హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. మహిళా ఎమ్మెల్యేలతో అసభ్యంగా ప్రవర్తించిన పోలీసు

అధికారులను గుర్తించి, వారిపై చర్యలు తీసుకునేందుకు సమగ్ర నివేదికను స్పీకర్‌కు సమర్పించాలని DGPని ఆదేశించింది. అయితే, అధికారులు, స్పీకర్ ఆదేశాల మేరకు పనిచేస్తే, ఈ వ్యవహారం,నేరుగా స్పీకర్ పరిధిలోకి వస్తుందని హైకోర్టు పేర్కొంది.

PTC/HYD

**BANDI**

ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్, ఈవీఎంలను లక్ష్యంగా చేసుకోవడాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, 'ప్రత్యేక సమగ్ర సవరణ' ప్రక్రియకు మద్దతుగా మాట్లాడిన ఆయన, నకిలీ, అనర్హుల ఓట్లను తొలగించి,అర్హులైన ఓటర్ల హక్కులను కాపాడటంలో SIR సహాయపడుతుందని స్పష్టం చేశారు.

DESK

**RAMACHANDA RAO**

సమాజంలో విభజన తెచ్చి ఓటు బ్యాంక్ రాజకీయం చేయడానికి రెచ్చగొట్టే వ్యాఖ్యలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నారని, బిజెపి తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు విరుచుకుపడ్డారు. హిందూ దేవతలపై చేసిన వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎలక్షన్ కమిషన్ వంటి రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేయడానికి కాంగ్రెస్ నాయకత్వం ప్రయత్నాలు చేస్తోందని, అందుకే దేశ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల వద్ద నిరసనలను చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

DESK

**JUPALLY**

మానసిక ఒత్తిడిని జయించి , సృజనాత్మకతను పెంపొందించడానికి , ప్రభుత్వ ఉద్యోగులు విధులతో పాటు క్రీడలు , కళలు, సంస్కృతిని అలవర్చుకోవాలని పర్యాటక , సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రోత్సహించారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో సాంస్కృతిక ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం,పాలన నాణ్యతను ప్రభావితం చేస్తుందని చెప్పారు.

డెస్క్

**HARISH RAO**

మద్దూర్, కొడంగల్‌లో పేదల ఇళ్లను, ఎలాంటి ముందస్తు నోటీసులు, కోర్టు ఉత్తర్వులు లేకుండా అకస్మాత్తుగా కూల్చివేయంపై మాజీ మంత్రి, BRS డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు, ముఖ్యమంత్రి

రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. బాధితులకు తక్షణమే పరిహారం, సరైన పునరావాసం కల్పించాలని, వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

**DESK**

**PONGULETI**

నాంపల్లి, హైదరాబాద్‌లో నిర్మించనున్న ఇందిరమ్మ టవర్స్ కు, తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈరోజు శంకుస్థాపన చేశారు. కేవలం ఏడాది వ్యవధిలోనే ఎంపిక చేసిన 480 మంది లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఉచిత రిజిస్ట్రేషన్‌తో పేద కుటుంబాల 'సొంతింటి కల'ను నెరవేర్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆయన పేర్కొన్నారు.

డెస్క్

**PONNAM**

కరీంనగర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షించారు. నూతన సమీకృత కలెక్టరేట్‌ను ప్రారంభించడంతో పాటు, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి, పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం ముఖ్యమంత్రి సిరిసిల్ల పర్యటనకు వెళ్లి, బహిరంగ సభలో ప్రసంగించి, ప్రజా సమస్యలు, చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరిస్తూ ప్రభుత్వ మద్దతును అందిస్తారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...

బైట్ ... పొన్నం ప్రభాకర్, మంత్రి

PTC, RS

**SLBC** TUNNEL

SLBC టన్నెల్ నిర్మాణాన్ని వేగవంతం చేయడానికి, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల వద్ద పునరుద్ధరణ పనుల కోసం, ఇంజనీరింగ్ అధికారులకు మద్దతుగా, ముగ్గురు ఆర్మీ ఇంజనీరింగ్ అధికారులను డిప్యూటేషన్‌పై పంపాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. నార్త్ కమాండ్ ఆర్మీ చీఫ్ జనరల్ ధీరాజ్ సేథ్ అభ్యర్థన మేరకు ఆర్మీ హెడ్‌క్వార్టర్స్, ముగ్గురు అభ్యర్థులను సిఫార్సు చేసింది.

**DESK**

**MAHESH GOUD**

రేపు రాజన్న సిరిసిల్లలో జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని TPCC అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ శ్రేణులకు, నాయకులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నలుమూలల నుండి, ప్రజలను పెద్ద సంఖ్యలో సమీకరించాలని ఆయన ఉమ్మడి జిల్లా నాయకులను కోరారు.

**DESK**

**BJP SC MORCHA**

బిజెపి ఎస్సీ మోర్చా, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి నిధి కింద కేటాయించిన నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్ర అధ్యక్షుడు కాంతి కిరణ్ నాయకత్వంలో, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ నిరసనలో సికింద్రాబాద్ మహంకాళి, భాగ్యనగర్, గోల్కొండ జిల్లాల బృందాలు పాల్గొని, తమ డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేశారు.

**DESK**

**RAJANNA SIRICILLA**

రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్లపల్లిలోని కేంద్రీయ విద్యాలయాన్ని ఈరోజు రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... విద్యార్థులందరు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, చదువు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించాలని ఆకాంక్షించారు.

**PTC, RS**

**WANAPARTHY**

మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ గ్రాడ్యుయేట్ MLC నియోజకవర్గ ఓటర్ల జాబితా కోసం 2023 నవంబర్ 1 నాటికి పట్టభద్రులైన వారు ఫారం 18 ని ఉపయోగించి ఆన్‌లైన్‌లో లేదా తహసీల్దార్ కార్యాలయాల్లో నవంబర్ 6 నాటికి నమోదు చేసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి చేశారు.

బైట్ ... కలెక్టర్ ఆదర్శ్ సురభి

PTC, WNP

**JANGAON**

వనపర్తి, కొత్తపల్లి గ్రామాల్లో సీసీ రోడ్డు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఈరోజు మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓట్లు అడిగే నైతిక హక్కు బిఆర్ఎస్, బిజెపిలకు లేదని స్పష్టం చేశారు.

PTC, JGN

**NIRMAL**

ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా, అధికారులను ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత, సరైన రికార్డుల నిర్వహణపై దృష్టి సారించాలని సూచించారు.

పిటిసి, నిర్మల్

**JOGULAMBA GADWAL**

మనోపాడ్ మండలం, జల్లాయిపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త బీమా పథకంపై, గొర్రెలు, మేకల పెంపకందారులకు, జోగులాంబ గద్వాల జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటనారాయణ అవగాహన కల్పించారు.

PTC, JLG

**ASIFABAD**

జైనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని,ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కే. హరిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెద్ద ఎత్తున కాలం చెల్లిన మందుల నిల్వలను గుర్తించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి లోపాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

PTC, ASF

**FLIGHT**

GMR హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం 'సెంట్రమ్ ఎయిర్' ద్వారా ఉజ్బెకిస్తాన్‌లోని, తష్కెంట్‌కు నేరుగా విమాన సర్వీసులను ప్రారంభించింది. వారానికి రెండుసార్లు నడిచే ఈ కొత్త మార్గం వల్ల హైదరాబాద్ అంతర్జాతీయ గమ్యస్థానాల సంఖ్య 27కి చేరింది. దీని ద్వారా వ్యాపారం, వైద్య పర్యాటకం, వాణిజ్య సంబంధాలు మెరుగుపడనున్నాయి.

**DESK**

**YADADRI**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ - ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ల మధ్యలో కొండమడుగు వద్ద రైలు ఢీకొని దాదాపు 600 గొర్రెలు మృతి చెందాయి. దీనివల్ల యజమాని కిష్టయ్యకు 20 లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘటనా స్థలాన్ని పరిశీలించి, త్వరితగతిన ప్రభుత్వ సహాయం అందించేలా చూడాలని ఇన్‌ఛార్జ్ కలెక్టర్ భాస్కర్ రావును ఆదేశించారు.

PTC, YB

**MEDAK**

ఖరీఫ్ సీజన్‌లో రైతులకు మద్దతుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న 518 వరి కొనుగోలు కేంద్రాలలో సమగ్ర ఏర్పాట్లు చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. సుమారు 3.20 లక్షల హెక్టార్లలో వరి సాగును దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరలతో పాటు మౌలిక సదుపాయాలను సమకూర్చినట్లు తెలిపారు.

PTC/MDK

**NYAY ABHIYAAN:**

తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గిగ్ వర్కర్ల సంక్షేమం , హక్కులపై 'గిగ్ వర్కర్స్ న్యాయ అభియాన్' నిర్వహించారు. గిగ్ వర్కర్ల కోసం రాహుల్ గాంధీ చేస్తున్న కృషిని నేషనల్ యూత్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మనీష్ శర్మ వివరించారు.

**DESK**

**WARANGAL:**

డిజిటల్ రైతు నమోదులో రైతులందరు సెప్టెంబర్ 30 లోగా తమ పేరు నమోదు చేసుకోవాలని , హన్మకొండ జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చందర్ రావు విజ్ఞప్తి చేశారు.

**PTC/WGL**

**MANA ANGAWADI:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో 9వ పోషకాహార మాసోత్సవంలో భాగంగా 'మన అంగన్‌వాడీ మన బాధ్యత' కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ ప్రారంభించారు.

PTC/RS

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 29TH SEP, 2026**

**MSV:HR (Released at 15.35) PAGE NO: 01**

**GOVERNOR - KOVIND:** Former President Ram Nath Kovind met Governor Shiv Pratap Shukla at Lok Bhavan in Hyderabad on Tuesday. The Governor warmly welcomed him with a shawl and memento. During their interaction, Shri Kovind presented a copy of his autobiography, Triumph of the Indian Republic: My Life, My Struggles, detailing his life journey and experiences in public service. Desk 5

**HIGH COURT:** The Telangana High Court issued key orders regarding the assembly incident, directing the DGP to identify police officers who misbehaved with women MLAs and submit a comprehensive report to the Speaker for necessary action. However, the court noted that if officers acted under the Speaker's directions, the matter falls directly under the Speaker's jurisdiction. PTC/HYD 5

**PONNAM:** Minister Ponnam Prabhakar reviewed arrangements for Chief Minister Revanth Reddy's upcoming visit to Karimnagar, where he will inaugurate the new Integrated Collectorate, unveil a Telangana Thalli statue, and lay foundation stones for various development projects. The Chief Minister will later visit Sircilla to hold a rally and address public issues, particularly reassuring loom workers of government support. Desk/ Concerned PTC 6

**SLBC TUNNEL:** The Telangana government has decided to depute three Army engineering officers to accelerate the SLBC tunnel construction and strengthen restoration work at the Medigadda, Annaram, and Sundilla barrages. Following Irrigation Minister N. Uttam Kumar Reddy's request to Army Chief General Dhiraj Seth, the Army

headquarters recommended three candidates to provide technical expertise and ensure high-quality execution. Desk 6

**MAHESH GOUD:** TPCC President Mahesh Kumar Goud called upon Congress cadre, leaders, and the public to ensure the success of Chief Minister A. Revanth Reddy's public meeting in Rajanna Sircilla tomorrow. Highlighting the government's development and welfare initiatives for farmers, weavers, and women, he urged party leaders across the erstwhile Karimnagar district to coordinate effectively and mobilize people in large numbers. Desk 6



**HARISH RAO:** Former Minister and BRS Deputy Floor Leader Harish Rao strongly criticized Chief Minister Revanth Reddy regarding the sudden demolition of poor residents' houses in Maddur, Kodangal without prior notice or adherence to court orders. Demanding justice, Rao called for immediate compensation and proper rehabilitation for the affected families under the Land Acquisition Act of 2013. Desk 5

**BJP SC MORCHA:** Led by State President Kanthi Kiran, the BJP SC Morcha held a protest at the SC Corporation ED office, demanding the immediate release of all funds allocated under the Scheduled Caste Development Fund. Teams from the Secunderabad Mahakali, Bhagyanagar, and Golconda districts actively participated in the demonstration to press the authorities to address their financial demands. Desk 5

**RAMCHANDER RAO:** BJP Telangana President N. Ramchander Rao strongly criticized Chief Minister Revanth Reddy for allegedly making divisive comments about Hindu deities to divide society and secure vote-bank politics. Demanding an unconditional apology from the Chief Minister, Rao announced nationwide protests at mandal centers and criticized the Congress leadership for attempting to malign constitutional bodies like the Election Commission. Desk 6

**PONGULETI:** Telangana Housing Minister Ponguleti Srinivasa Reddy laid the foundation stone for Indiramma Towers in Nampally, Hyderabad, promising to hand over house keys to 480 selected beneficiaries within a year. Reaffirming the government's commitment to fulfilling poor families' homeownership dreams, he stated that quality high-rise apartments with free registration will be built on prime government land close to livelihoods. Desk 6

**JUPALLY:** At the Secretariat Cultural Festival in Hyderabad, Tourism and Culture Minister Jupally Krishna Rao encouraged government employees to pursue sports, arts, and culture alongside their duties to reduce stress and boost creativity. Emphasizing that employee well-being directly impacts governance quality, he assured full support from the culture department for employee welfare and cultural initiatives. Desk 5

**RAJANNA SIRCILLA:** Transport and BC Welfare Minister Ponnam Prabhakar visited Kendriya Vidyalaya in Thangallapalli, Rajanna Sircilla district. He inspected the classrooms sanctioned during his tenure as an MP, interacted with the students, and distributed sweets. Encouraging them to excel in academics, sports, and cultural activities, the Minister wished the students success in reaching greater heights in their lives. PTC/RS 6

**WANAPARTHY:**Wanaparthy District Collector Adarsh Surabhi urged individuals who graduated before November 1, 2023, to register for the Mahabubnagar-Ranga Reddy-Hyderabad Graduate MLC constituency voter list using Form 18 online or at Tahsildar offices by November 6. PTC/WPY 4

**JANGOAN:**Former Deputy Chief Minister and Station Ghanpur MLA Kadiyam Srihari launched CC road and Indiramma housing projects in Vanaparthi and Kothapalli villages. Criticizing the BRS and BJP for lacking the moral right to seek votes, he highlighted key local development initiatives, including the Devadula project and upcoming road infrastructure. PTC/JGN 5

**NIRMAL :** Nirmal District Collector Bhavesh Mishra conducted a surprise inspection of the Khanapur Government Hospital and directed health officials to ensure quality medical services for patients. Emphasizing clean surroundings and proper record maintenance, he warned of strict action against negligence in sanitation and hospital management. PTC/NRML 5

**JOGULAMBA GADWAL:** Jogulamba Gadwal District Animal Husbandry Officer Venkatanarayana created awareness about the government's new insurance scheme for sheep and goat rearers in Jallapuram village, Manopad mandal. He advised livestock owners to insure their animals by paying the required fee and getting them tagged to prevent financial losses. PTC/J.GWL 5

**ASIFABAD:**Asifabad District Collector K. Haritha expressed anger at staff during a surprise inspection of the Jainoor Primary Health Center after finding large stocks of expired medicines. Warning of strict action for future lapses, she directed staff to distribute free government supplies promptly to patients to prevent wastage. PTC/K.ASF 4



**FLIGHT:** GMR Hyderabad International Airport launched direct flight services to Tashkent, Uzbekistan, via Centrum Air, establishing South India’s first direct air connection to Central Asia. Operating twice weekly, the new route expands Hyderabad’s international destination network to 27, boosting business, medical tourism, and trade ties. Desk 5

**YADADRI :**About 600 sheep were killed after being hit by a train near Kondamadugu between Bibinagar and Ghatkesar railway stations in Yadadri Bhuvanagiri district, causing an estimated loss of Rs 20 lakh to owner Kishtaiah. Government Whip and Alair

MLA Beerla Ailaiah inspected the site and asked In-charge Collector Bhaskar Rao to ensure prompt government relief. PTC/YB 5

**BANDI:** Union Minister of State for Home Affairs Bandi Sanjay Kumar strongly criticized the Congress party for targeting the Election Commission and EVMs following its electoral setbacks. Defending Prime Minister Narendra Modi and the Special Intensive Revision (SIR) process, he asserted that SIR ensures accurate electoral rolls by eliminating duplicate and ineligible entries while protecting eligible voters' rights. He condemned comparisons of the current administration to British rule, calling such claims malicious and baseless. Desk 7

**MEDAK:**Medak District Collector Pratima Singh directed officials to make thorough arrangements at 518 paddy procurement centers across the district to support farmers during the Kharif season. Covering an estimated 3.20 lakh hectares of paddy cultivation, the government established fixed support prices alongside necessary infrastructure, including over 51 lakh gunny bags, tarpaulins, and moisture meters for smooth operations. PTC/MDK 6

**NYAY ABHIYAAN:** The Telangana Youth Congress organized the Gig Workers Nyay Abhiyaan at Ravi Narayana Reddy Auditorium in Banjara Hills, Hyderabad, focusing on gig workers' welfare and rights. National Youth Congress In-charge Manish Sharma highlighted Rahul Gandhi's advocacy for gig workers and promised continued support, asserting that Youth Congress will fight for their job security, permanent IDs, and welfare benefits. Desk 6



**WARANGAL:** Hanamkonda District Agriculture Officer Vijay Chander Rao urged farmers to enroll in the digital Farmer Registry before the September 30 deadline. He warned that missing the registration could result in losing benefits from central and state government welfare schemes. PTC/WGL

**MANA ANGAWADI:** Rajanna Sircilla District Collector Garima Agrawal inaugurated a ten-minute program under 'Mana Anganwadi Mana Badyatha' as part of the 9th Poshan Maah in Yellareddypet. Encouraging the public to utilize Anganwadi services, she noted that 586 centers serve 40,000 beneficiaries, stressing nutrition and hygiene during early childhood. PTC/RS 5

**HEADLINES**

1. Former President Ram Nath Kovind met Governor Shiv Pratap Shukla at Raj Bhavan in Hyderabad, where he was warmly felicitated with a shawl and memento.
2. The Telangana High Court instructed the DGP to identify police officials involved in misbehaving with women MLAs during the assembly incident and submit a detailed report to the Speaker.

3. Union Minister of State Bandi Sanjay Kumar slammed the Congress party for blaming EVMs and the Election Commission for its election defeats while defending the Special Intensive Revision process.
4. Tourism and Culture Minister Jupally Krishna Rao encouraged Telangana Secretariat staff to engage in sports, arts, and cultural activities to manage stress and foster workplace creativity.
5. BRS leader Harish Rao heavily criticized Chief Minister Revanth Reddy over the unannounced demolition of poor residents' homes in Kodangal's Maddur area despite court directives.

**ORDER**

GOVERNOR_KOVIND - HIGH COURT- BANDI – RAMCHANDER RAO - JUPALLY – HARISH RAO – PONGULETI –

**BREAK**

PONNAM – SLBC TUNNEL – MAHESH GOUD – BJP SC MORCHA – RAJANNA SIRCILLA – WANAPARTY – JANGOAN – NIRMAL – JOGULAMBA GADWAL – ASIFABAD –FLIGHT – YADADRI – MEDAK – NYAY ABHIYAAN – WARANGAL – MANA ANGANWADI – OTHER ITEMS IF ANY….